కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శాంతినగర్‌లోని డిగ్రీ కళాశాల ఆవరణలో ముందస్తుగా బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థు లు మొక్కలు నాటారు.
-వడ్డేపల్లి, ఫిబ్రవరి15

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సన్మానం

వాకిటి శ్రీధర్‌ను సన్మానిస్తున్న 30వ వార్డు కాలనీవాసులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15 : అభివృద్ధే ధ్యేయంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పనిచేశారని జిల్లా కేంద్రంలోని 30వ వార్డు కాలనీవాసులు అన్నారు. శనివారం జంగిడిపురంలోని 11వ నెంబర్ కాలనీవాసులు శాలువా పూలమాలతో వాకిటి శ్రీధర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 ఏండ్లుగా ప్రజా సేవ జీవితంలో ఉన్నానని, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో కోట్ల రూపాయలను కాలనీ అభివృద్ధికి వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ లైన్లు, మంచినీటి పైపులైన్లు, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశానని తెలిపారు. ప్రజలు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తనకు సహకరించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు ప్రవీణ్‌కుమార్,మాజీ సర్పంచు రాములు, సుదర్శన్‌గౌడ్, స్వాగత్‌రెడ్డి, రాకేష్, చిన్నస్వామి, శివుడు ఉన్నారు.

## అభివృద్ధి పనులు చేపట్టాలి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15 : జిల్లా కేంద్రంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి బీఆర్‌ఎస్ నాయకులు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, పరంజ్యోతి మాట్లాడుతూ గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అర్ధచంద్రాకారం బైపాస్ రోడ్డుకు రూ.73కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభించారని, పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ కోసం రూ.22కోట్లు మంజూరు చేయించారని, గడిచిన 14నెలలుగా పనులు నిలిచిపోయాయన్నారు. త్వరిత గతిన పనులు ప్రారంభమయ్యేలా చూడాలని చిన్నారెడ్డిని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము ఉన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ | జోనల్ శాస్త్ర హైదరాబాద్ : 6-3-865, "మై హోమ్ జూపల్లి", అమీర్‌పేట, గ్రీన్ లాండ్స్, గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, హైదరాబాద్-500 016. ఫోన్: 040-29998839, ఇ-మెయిల్: zs8347@pnb.co.in

**స్వాధీనతా ప్రకటన**
**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్3తో చదువబడే సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు తేది/ స్వీకరణ తేది నుండి **60 రోజులలో**గా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 20,02,45,836.51 (ఇరవై కోట్ల రెండు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత మెస్సర్స్ శ్రీ లక్ష్మీ నరసింహ వేర్‌హౌసింగ్, భాగస్వాములు: 1) శ్రీ పతి రవీంద్ర కుమార్, తండ్రి:** వెంకట నరసింహులు, మొబైల్: 9949805405, **1) శ్రీమతి పి.సుమలత,** మొబైల్: 7396714888, **అందరి నివాసం:** ఇం.నెం. 2-2-185/56/D/9, సోమసుందర్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్-500 013లను కోరుతూ **27-11-2024 తేదీగల డిమాండ్ నోటీస్** జారీ చేయడం జరిగింది. రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు **11 ఫిబ్రవరి, 2025**న దిగువ వివరించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు /హామీదారుకు/తనఖాదారుకు తెలియజేయడమైనది.
సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించు ఏవేని లావాదేవీలు **31-01-2025 నాటికి రూ. 20,71,58,186.68 (ఇరవై కోట్ల డెబ్బై ఒక్క లక్షల యాభై ఎనిమిది వేల ఒక వంద ఎనభై ఆరు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)**లను వడ్డీ మరియు ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క చార్జ్‌కు లోబడి జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

**స్థిరాస్తుల వివరణ**

**క్ర.సం.: 1: సెక్యూరిటీ:** మెస్సర్స్ శ్రీ లక్ష్మీ నరసింహ వేర్‌హౌసింగ్ పేరున తెలంగాణ, జోగులాంబ గద్వాల్ జిల్లా, గద్వాల్ మండలం, పూడూరు శివారు గ్రామంలో సర్వే నెం. 48, 49, 50/A, 50/KA, 50/KHA, 61/KA, 64/KA, 65, 66, 68 మరియు 69లలో ఉన్న విస్తీర్ణం ఎకరాలు 28-31 గుంటల భూమి, ఖాళీ భూమి విస్తీర్ణం ఎకరాలు 15-02 గుంటలు మరియు భూమి విస్తీర్ణం ఎకరాలు 13-29 గుంటలపై నిర్మించబడిన వేర్‌హౌస్ యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** బావి మరియు రమణ భూమి, **దక్షిణం:** దాసరి కృష్ణ మరియు నరసిములు భూమి మరియు రోడ్ (పొజిషన్ ప్రకారం), **తూర్పు:** మునిచంద్రారెడ్డి, జె.ఉమేష్ మరియు ఇతరుల భూమి, **పడమర:** రైల్వేట్రాక్.
**సంబంధించిన పత్రాల జాబితా మెస్సర్స్ శ్రీ లక్ష్మీ నరసింహ వేర్‌హౌసింగ్ వారి వేర్‌హౌస్ యజమానికి సంబంధించిన ఆస్తి**
1) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 6464/2010, తేది: 21-08-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
2) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 6465/2010, తేది: 21-08-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
3) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 6466/2010, తేది: 21-08-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
4) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8856/2010, తేది: 23-11-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
5) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8857/2010, తేది: 23-11-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
6) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8859/2010, తేది: 23-11-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
7) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8860/2010, తేది: 23-11-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
8) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8861/2010, తేది: 23-11-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
9) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 9067/2010, తేది: 03-12-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
10) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 9071/2010, తేది: 03-12-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
11) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 9072/2010, తేది: 03-12-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
12) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 9448/2010, తేది: 03-12-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
13) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 517/2011, తేది: 28-01-2012, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
14) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 7350/2012, తేది: 01-09-2012, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
15) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 13221/2018, తేది: 14-09-2018, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.

**క్ర.సం.: 2: సెక్యూరిటీ:** శ్రీమతి పి.సుమలత, యజమాని తెలంగాణ, జోగులాంబ గద్వాల్ జిల్లా, గద్వాల్ టౌన్, గద్వాల్ మున్సిపాలిటీ ఏరియా, లింగంబాగ్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం.లు 696, 697, 693, 695/A, 699/A, 701/A, 698/1 & 698/2లలో ఉన్న విస్తీర్ణం 288.80 చ.గజాల ప్లాట్ నెం. 135పై 3378.50 చ.అడుగుల బిల్టప్ ఏరియాతో ఇ.నెం. 7-10-135 భూమి మరియు భవనం యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 10' మీటర్ల వెడల్పు రోడ్, **దక్షిణం:** ఖాళీ ప్లాట్ నెం. 144, **తూర్పు:** ఇం.నెం. 7-10-135/A, **పడమర:** ఖాళీ ప్లాట్ నెం. 134.
**పి.సుమలత యాజమాన్యంలోని నివాస గృహానికి సంబంధించిన పత్రాల జాబితా**
1) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8606/2019, తేది: 15-05-2019, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
2) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 9193/2010, తేది: 10-12-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.

**తేది: 11-02-2025**
**ప్రదేశం: హైదరాబాద్**
**సం/- చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్.**



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**కావలెను**
★మహబూబ్‌నగర్‌లో ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయుటకు ITI ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ చేసిన వారు కావలెను. సం॥ప్రు॥ 8686166354, 7842520780.
NT-MBNR

**CHANGE OF NAME**
★I, CHANDRAGIRI VENKATA LEELA, R/o. F.No. 404, Ishwarya Apts., NR-LIC Off, Palsabgutta, Mahabubnagar-509 001. Changed My Name as BACHU LEELA, W/o. Bachu Nagaraju.
NT-329801

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748


# సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలి

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15 : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు . శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం సేవాలాల్ భవనంలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల తండాల నుంచి గిరిజనులు, యువకులు, మహిళలు, సాంప్రదాయ దుస్తులతో వేడుకలకు హాజరయ్యారు. ముందుగా హోమం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు శంకర్‌నాయక్, జాత్రునాయక్, వాల్యానాయక్, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి, ప్రత్యేక అధికారి సీతారాం నాయక్, కిచ్చారెడ్డి, చందునాయక్, హన్మంతు, రాధాకృష్ణ, సూర్య, కృష్ణనాయక్ ఉన్నారు.

**ఘనంగా సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలు**

జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గిరిజన దార్శనీకుడు సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారాంప్రకాశ్ మాట్లాడారు. అదేవిధంగా వనపర్తి మండలంలోని చిట్యాల ప్రభుత్వ పాఠశాలలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ ఎం గణేశ్‌కుమార్, చెలిమి సంస్థ నేతలు సిద్ధు రవి, గుప్తా, మహనీయులు స్ఫూర్తి వేదిక నాయకులు గిరిరాజాచారి, గంధం నాగరాజు, బాలేమియా, మద్దిలేటి, పరమేశ్వరాచారి, సత్యం చారి, మాధవాచారి, గంగాధర్ ఉన్నారు.

**పెద్దమందడి మండలంలో..**

పెద్దమందడి, ఫిబ్రవరి 15 : మండలంలోని చీకర్‌చెట్టు తండాలో శనివారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను బంజారా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు కిషన్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో గోవింద్‌నాయక్, రాధాకృష్ణ, హన్మంతు, బద్రునాయక్, రెడ్యా నాయక్, తావు నాయ , సేవ్యానాయక్, ఖందర్‌నాయక్, శ్రీనునాయక్, గణేశ్, సురేశ్‌నాయక్, గణేశ్ పాల్గొన్నారు.

గద్వాల పీజీ కళాశాలలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

**సేవాలాల్ స్ఫూర్తితో ముందుకు సాగాలి**

పాన్‌గల్, ఫిబ్రవరి15: సంత్‌సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజనులు ముందుకు సాగాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు బాల్యానాయక్, రాజునాయక్ అన్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లి, అన్నారం తండాల్లో సంత్‌సేవాలా ల్ జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం గిరిజనులు సాంప్రదాయ పద్ధతుల్లో నృత్యాలు, ఆటపాటలు నిర్వహించారు. అంతకుముందు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుర్మన్న, నాయకులు బాబు నాయక్, సోమ్లానాయక్, చిట్టెమ్మ, అనిత, మాజీ సర్పంచులు నీలమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుచిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

**సేవాలాల్ మార్గం మానవాళికి ఆదర్శం..**

గద్వాల రూరల్,ఫిబ్రవరి 15 : జిల్లా కేంద్రంలోని నదిఅగ్రహారం వద్ద ఉన్న పీజీ కేంద్రంలో బంజారా విద్యార్థుల ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు భోగ్ బండార్ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగు సహాయ ఆచార్యులు గోపినాథ్ రాథోడ్, మహేందర్, అరవింద్, బాలు, రాథోడ్, రమేశ్ నాయక్, శ్రీను నాయక్, మోహన్ నాయక్, అంజలీ, అభినయ పాల్గొన్నారు.

## కుంభమేళాకు వెళ్తూ.. అనంతలోకాలకు..

- రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి
- ఐదుగురికి గాయాలు

అలంపూర్ చౌరస్తా, ఫిబ్రవరి 15 : ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడు స్టేజీ సమపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఐదుగురికి గాయాలైన ఘటన శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం రాంనగర్‌కు చెందిన రాజన్న అతడి భార్య శోభ, కూతురు ప్రతిభ, బస్వరాజు, అతడి భార్య రేణుక, కూతురు నవ్యశ్రీతో కలిసి శనివారం కారులో ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న కుంభమేళాకు బయలుదేరారు. ఈ క్రమంలో ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడు స్టేజీ సమపంలో 44వ జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న కారుకు కుక్క అడ్డురావడంతో దానిని తప్పించుబోయి కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవ్యశ్రీ అక్కడికక్కడే మృతి చెందగా రాజన్న, శోభ, ప్రతిభ, బస్వరాజు, రేణుకలకు తీవ్రగాయాలు కావడంతో కర్నూల్ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

వడ్డేపల్లి, ఫిబ్రవరి15 : చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శాంతినగర్‌లో చోటు చేసుకున్నది. ఏఎస్సై కథనం ప్రకారం శాంతినగర్‌లోని రవీంద్ర పాఠశాల ఎదురుగా ఉన్న పొలాల్లో శనివారం కర్నూల్ జిల్లా ఈ తాండ్రపాడుకు చెందిన మారెన్న(37) చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజోళికి దేవరకు వచ్చి తిరిగి వెళ్తూ మార్గమధ్యంలో శాంతినగర్‌లో ఉరేసుకున్నాడని, మద్యం తాగిన మత్తులో తరచూ డబ్బుల కోసం వేధించేవాడని భార్య వసంత పోలీసులకు తెలిపింది. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అలంపూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని తుంగభద్రా నది నుంచి కోనేరు గ్రామం వైపునకు అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను అలంపూర్ పోలీసులు శనివారం తెల్లవారు జామున పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని డ్రైవర్ బోయ వెంకటరమణపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై వెంకటస్వామి తెలిపారు.

## ఐదు ప్రాజెక్టులు ఎంపిక

గద్వాలటౌన్, ఫిబ్రవరి 15 : స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో భాగంగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఇన్నోవేషన్ ప్రదర్శనలో జిల్లా నుంచి ఐదు ప్రాజెక్టులు ఎంపికయ్యాయని డీఈవో అబ్దుల్ ఘని శనివారం ప్రకటనలో తెలిపారు. వాటిలో గద్వాల మండలంలోని శెట్టి ఆత్మకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి రెండు ప్రాజెక్టులు, అనంతపురం జెడ్పీహెచ్‌ఎస్ నుంచి రెండు ప్రాజెక్టులు, కేజీబీవీ అలంపురం నుంచి ఒక ప్రాజక్టులు ఉన్నాయన్నారు. ఎంపికైన ఐదు ప్రాజక్టులు కూడా ఈ నెల18, 19వ తేదీల్లో ఆన్‌లైన్‌లో ప్రదర్శన ఇస్తారని తెలిపారు. అందుకని ఎంపికైన ప్రాజక్టులు విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన ఇచ్చి మంచి పేరు తేవాలని ఆయన ఆకాక్షించారు.

## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు

- నదీతీర ప్రాంతాన్ని పరిశీలించిన డీఎస్పీ

అలంపూర్,ఫిబ్రవరి 15 : నదులు, వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందని, ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ మొగులయ్య హెచ్చరించారు. శనివారం ఎస్పీ ఆదేశాల మేరకు అలంపూర్ సమీపంలో తుంగభద్ర నదీ తీరంలో ఉన్న ఇసుక రిచ్‌లు, సీజ్ చేసిన ఇసుక డంపులను ఎస్సై వెంకటస్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఇసుక క్వారీలపై నిఘా ఏర్పాటు చేశామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

## బఫర్‌నిల్వలతో నిరంతర యూరియా సరఫరా

పాన్‌గల్, ఫిబ్రవరి 15: బఫర్ నిల్వలతో రైతులకు నిరంతరం యూరియా సరఫరా చేస్తామని సహాయ వ్యవసాయ సంచాలకులు చంద్రశేఖర్, ఏవో రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని విండో కార్యాలయంలో యూరియా విక్రయ కేంద్రాన్ని శనివారం వారు పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ నుంచి ప్రాథమిక సహకార సంఘం ద్వారా యూరియా ఎరువు నిరంతరం సరఫరా జరుగుతున్నదని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని సూచించారు. మండలంలో ప్రైవేట్ డీలర్లవద్ద 120 టన్నులు(2666బస్తాలు) సింగిల్‌విండోలో 90టన్నుల యూరియా నిల్వ లభ్యత ఉందన్నారు. సీజన్ తగ్గట్టుగా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో భాస్కర్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

## ఎంఎల్ వోగా బాధ్యతలు చేపట్టిన రవీందర్‌రెడ్డి

అలంపూర్, ఫిబ్రవరి 15 : అలంపూర్ మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ గోదాం ఇన్‌చార్జిగా రవీందర్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయం నుంచి బదిలీపై అలంపూర్‌కు వచ్చారు. ఆయనకు గోదాం సిబ్బంది బ్రహ్మయ్య,మహేశ్ స్వాగతం పలికారు.

## తేనెటీగల పెంపకంతో అధిక లాభాలు

శిక్షణలో పాల్గొన్న శాస్త్రవేత్తలు, రైతులు

పెద్దమందడి, ఫిబ్రవరి 15: తేనెటీగల పెంపకంతో అధిక లాభాలతోపాటు పంట దిగుబడి కూడా పెరుగుతుందని రాజేంద్రనగర్ కూరగాయల పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త అనితకుమారి అన్నారు. మండలంలోని మోజర్ల సమీపంలో ఉన్న కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాలలో తేనెటీగల పెంపకంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తేనెటీగల పెంపకంతో అధిక లాభాలతో పాటు పంట దిగుబడి కూడా పెరుగుతుందని అందువల్ల ప్రతి ఒక్కరూ తేనెటీగల పెంపకం చేపట్టాలన్నారు. పూర్తిస్థాయి సాంకేతిక సమాచారాన్ని అందించేందుకు శాస్త్రవేత్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. అదేవిధంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ తేనెటీగల పెంపకం చిన్న, సన్న కారు రైతులకు అదనపు ఆదాయాన్ని ఇచ్చే పరిశ్రమగా ఉందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ విభాగాలతో పాటు అనేక సంస్థలు తేనెటీగల పెంపకం కోసం ఆర్థిక సాయం అందిస్తున్నాయన్నారు. అదేవిధంగా ప్రధాన శిక్షకురాలు డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న రైతులు తేనెటీగల పెంపకం చేపట్టాలని సూచించారు. తేనెటీగల మోడల్ పెంపకం కళాశాలలో అందుబాటులో ఉందని తెలిపారు. అనంతరం శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన రైతులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మోజర్ల, కనిమెట్ట రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విధులు పాటించాలి

- న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రజని

మాట్లాడుతున్న సివిల్ జడ్జి రజని

గోపాల్‌పేట, ఫిబ్రవరి 15 : విద్యార్థులు ప్రాథమిక హక్కులు వినియోగించుకుంటున్న విధంగానే ప్రాథమిక విధులను కూడా పాటించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రజని అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగ పర్చుకుంటున్న విధంగానే, ప్రాథమిక విధులు కూడా కచ్చితంగా ప్రతి ఒక్క విద్యార్థి, పౌరులు ఆచరించాలన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమం చేపడుతున్న సీపీఐ నాయకులు

పాన్‌గల్, ఫిబ్రవరి 15 : మండలంలోని తెల్లరాళ్లపల్లిలో క్రీడాప్రాంగణం స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేస్తూ శనివారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, రాష్ట్రకమిటీ సభ్యులు ఎండీ.ఫయాజ్ మాట్లాడుతూ 40ఏండ్ల కిందట ప్రభుత్వం ఇండ్లస్థలాలకు భూమిని సేకరించి అర్హులైన వారికి పట్టాలు 8గుంటల భూమిని ప్రజల అవసరాల కోసం ఖాళీగా పెట్టిందన్నారు. విలువైన భూమిపై కన్నేసిన గ్రామానికి చెందిన వ్యక్తులు క్రీడాప్రాంగణం నేమ్‌బోర్డును, చెట్లను తొలగించారని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీజేపీ జిల్లానాయకుడు అన్వేశ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఎంపీడీవో గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కళావతమ్మ, శ్రీరాం, వంకగోపాల్, మాజీ ఉపసర్పంచ్ కాకం బాలస్వామి, డంగు కురుమయ్య, పెంటయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మద్దిగట్ల-మోజర్ల ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దమందడి/ఆత్మకూరు, ఫిబ్రవరి 15: వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల-మోజర్ల ప్రభుత్వ పాఠశాల, ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులు పాఠాలు బోధించారు. పెద్దమందడిలో కలెక్టర్‌గా మదియా కాజల్, అదనపు కలెక్టర్‌గా చందన, డీఈవోగా ధనుశ్‌కుమార్, ఎంఈవోగా శ్రీధర్, హెచ్‌ఎంగా అశ్వినిలతో పాటు 36 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఆత్మకూరులో కలెక్టర్‌గా అమూల్య, డీఈవో ప్రసన్నకుమార్, ఉప విద్యా ధికారిగా తేజ, ఎంఈవోగా నిఖిల్, కరస్పాండెంట్‌గా రవిచరణ్, ప్రిన్సిపాళ్లుగా వర్షిణి, మాళవిక, సందీప్ వ్యవహరించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమాల్లో జీహెచ్‌ఎం వరప్రసాదరావు, ఉపాధ్యాయులు రణదీప్, వెంకటస్వామి, గద్వాల కృష్ణ, భగవంతు, వాణిప్రభ, పుల్లయ్య, మధుసూదన్, వెంకటస్వామి, చిన్నారెడ్డి, పాఠశాల డైరెక్టర్ విశ్వేశ్వర్, ప్రిన్సిపాళ్లు లత, అభిలాష, గంగాధర్ పాల్గొన్నారు.

## రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి

అయిజ, ఫిబ్రవరి 15 : సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్‌ఎస్‌ఏ)లో 15 ఏండ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తించుకుని వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పొందిన ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల కుటుంబాలకు రూ. 20లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతోపాటు కుటుంబంలో ఒకరికీ ఉద్యోగం కల్పించాలని తాసీల్దార్ జ్యోతిని కోరారు. శనివారం పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఆవరణలో మెదక్ జిల్లా, చేగుంట మండలం, ముక్కరాజుపేట కాంప్లెక్స్ సీఆర్పీలు రమేశ్, శ్రీనివాసులు కాంప్లెక్స్ సమావేశం ముగించుకుని తిరిగి ఎంఈవో కార్యాలయానికి వెళ్లే మార్గంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తాసీల్దార్‌కు వినతి ప్రతం అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు ఉదయ్ కిరణ్, కృష్ణవేణి, శ్రీనివాసులు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్ఠకు సన్నాహాలు

పెబ్బేరు, ఫిబ్రవరి 15 : పెబ్బేరు పట్టణంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పెబ్బేరు, చెలిమిల్ల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు కేషపాగ మహేశ్, తిమ్మనగారి మహేశ్ విలేకరులతో మాట్లాడారు. స్థానిక కొల్లాపూర్ క్రాస్‌రోడ్డు వద్దనున్న అంబేద్కర్ పార్కులో ప్రస్తుతం ఉన్న ఫైబర్ విగ్రహాన్ని తొలగించి, దాతల సాయంతో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉత్తంకుమార్, సహదేవుడు, భరత్, సునీల్, రాజు, పాండు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

గద్వాల రూరల్, ఫిబ్రవరి 15 : మండలంలోని వీరాపురం సమీపంలో ఉన్న ఎస్ఆర్ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులకు శనివారం ఎస్పీ శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు భరోసా కేంద్రం సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా ఇన్‌చార్జి శివాని భరోసా సేవలు, పోక్సో చట్టం, చదువు ప్రాముఖ్యత, మొబైల్ వినియోగం వల్ల కలిగే లాభనష్టాలు, మహిళా సాధికారత, బాల్య వివాహాలు, తల్లిదండ్రుల ప్రాముఖ్యత, ఆత్మవిశ్వాసం, స్కిల్ డెవలప్‌మెంట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భరోసా సిబ్బంది శిరీష, కవిత పాల్గొన్నారు.

## నేడు మిషన్ భగీరథ వాటర్ బంద్

ధరూరు, ఫిబ్రవరి 15 : మండలంలోని రేవులపల్లి గ్రామంలోని మిషన్ భగీరథ ప్రధాన నీటిశుద్ధిప్లాంట్, మరమ్మతులు, క్లీనింగ్ చేస్తున్నందున ఆదివారం మిషన్ భగీరథ వాటర్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ రవిచంద్రకుమార్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు.

## గుడ్డెందొడ్డికి 11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు

ధరూరు, ఫిబ్రవరి 15 : మండలంలోని గుడ్డెందొడ్డి గ్రామానికి 11 కేవీ సబ్‌స్టేషన్ మంజూరైనట్లు మాజీ సర్పంచ్ రఘువర్ధన్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్ కాఫీని శనివారం సాయంత్రం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గ్రామపెద్దలకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ ప్రభాకర్‌గౌడ్‌తోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చేనేత పీఏసీ పదవీ కాలం పొడిగింపు

గద్వాలటౌన్, ఫిబ్రవరి 15 : చేనేత సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జి కమిటీల (పీఏసీ) పదవీ కాలం మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా చేనేత జౌళి సహాయ సంచాలకులు గోవిందయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని 17సంఘాలకు, వనపర్తి జిల్లాలోని 9సంఘాలకు, నాగర్‌కర్నూల్ జిల్లాలోని 4సంఘాలకు ఉత్తర్వులు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఫిబ్రవరి 10 తేదీ నుంచి ఆగస్టు 9, 2025వరకు పదవీ కాలం ఉంటుం దన్నారు. ఎన్నికలు జరిగే వరకు కమిటీలు కొనసాగుతాయని తెలిపారు.

## ఉచిత కుట్టు మిషన్లు అందజేత

గద్వాల, ఫిబ్రవరి15 : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనార్టీ మహిళలకు ఇం దిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఉచిత గృహ కుట్టుమిషన్లు అందిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎంపీ రమేశ్‌బాబు శనివారం ప్రకటనలో తెలిపారు. మైనార్టీ మహిళా దరఖాస్తుదారులు టీజీవో బీఎంఎంఎస్ వెబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్‌కార్డు, తెల్లరేషన్ కార్డు, వీటితో పాటు వయోపరిమితి 18నుంచి 55 ఏండ్ల మధ్య ఉండి కనీస విద్యార్హత 5వతరగతి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణప్రాంతాల్లో రూ.1.5లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల ఉండాలన్నారు. ధ్రువీకరణ పత్రాలు జతచేసి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో మార్చి 2వ తేదీలోగా అందజేయాలని సూచించారు.

## ఆర్టీసీలో దుకాణ టెండర్లకు ఆహ్వానం

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15 : వనపర్తి డిపో పరిధిలోని వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు, పెబ్బేరు బస్టాండ్‌ల్లో ఖాళీ స్థలంలో నూతన దుకాణాల నిర్మాణాలకు ఆసక్తి గల వ్యాపారస్తుల నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. యాక్షన్ టెండర్లు ఈనెల 17న, మ్యానువల్ టెండర్లు 20న, ఆన్‌లైన్ టెండర్లు మార్చి 3వతేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిపో మేనేజర్ కార్యాలయంలో తగిన రుసుము చెల్లించి టెండర్ ఫారాలు కొనవచ్చని చెప్పారు. వివరాలకు 9959226289, 9494019474, 7382829092 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## రేపు ఉద్యోగ మేళా

ఈనెల 17వ తేదీ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి మహ్మద్ జానీ పాషా శనివారం ప్రకటనలో తెలిపారు. మొత్తం 4 ప్రైవేట్ కంపెనీల్లో వంద ఉద్యోగాల కోసం ఈ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని ఆసక్తి గల నిరుద్యోగులు ఎస్‌ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, బీఫార్మసీ, డీఫార్మసీ, ఎంఫార్మసీ సర్టిఫికెట్లు, అనుభవం, ఫ్రెషగా చదివిన అభ్యర్థులు హాజరు కావాలని సూచించారు. 18-35ఏండ్ల వయసులోపు ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో పాటు బయోడేటా ఫారాలతో జిల్లా కేంద్రంలోని రామాలయం శిశుమందిర్ పాఠశాలలో హాజరు కావాలన్నారు. రూ.9వేల నుంచి రూ.20వేల వరకు వేతనం ఉంటుందని చెప్పారు. వివరాలకు 9948568830, 9550205227 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## 2008 డీఎస్సీ అభ్యర్థుల నియామకాలు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15: 2008 డీఎస్సీ అభ్యర్థులకు కాంట్రాక్టు పద్ధతిన కౌన్సెలింగ్ నిర్వహించి నియామక ప్రక్రియను చేపట్టారు. జిల్లావ్యాప్తంగా 40 మంది అభ్యర్థులను గుర్తించి శనివారం కలెక్టరేట్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. 40 మందికి గానూ 34మంది హాజరయ్యారు. వీరికి బాండ్ పేపర్‌తో కాంట్రాక్టు పద్ధతిలో అగ్రిమెంట్ చేసుకొని రూ. 31,040 వేతనంతో సోమవారం నుంచి విధుల్లో చేరనున్నారు. జిల్లాలో ఖాళీల ఆధారంగా వీరిని ఎస్‌జీటీలుగా నియమించారు. ఈ కౌన్సెలింగ్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఈవో అబ్దుల్ ఘని పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీజీ గణేశ్‌కుమార్, జయరాములు తదితరులు ఉన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల రూరల్, ఫిబ్రవరి 15 : పాడి రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి అర్పిత అన్నారు. మండలంలోని అనంతపురం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరంలో శనివారం గర్భకోశ నివారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిబిరంలో 15ఆవులు, గేదెలు 95, మొత్తం 110 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా 66దూడలకు నట్టల నివారణ మందులు, 15 సాధారణ చికిత్సలు చేసినట్లు తెలిపారు. అనంతరం రాయితీపై గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్‌కుమార్, యామిని, ఎస్‌ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ మేనేజర్ విజయ్ కుమార్, వసంత్, వినోద్, ఉమేశ్, రాముడు, గోపాల మిత్రలు రామాంజనేయులు, ప్రభాకర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.